Publication : Vaartha

Region : Hyderabad

Date : Dec 08, 2010

వార్త
బుధవారం 8, డిసెంబరు

భవిష్యత్ అవసరాలకు తగిన విద్యావిధానం రావా

అడ్వాన్స్ ఏ స్కూల్ ప్రోగ్రామ్‌లో మాట్లాడుతున్న

వార్త సిటీబ్యూరో, హైదరాబాద్, డిసెంబరు 7: ప్రపంచంలోనే ఆర్థికంగా శక్తి చెందుతున్న వర్తమానపు ఒకటైన భారతలో విద్యావిధానం వ్యవస్థీకృతమైన పోటీకి అనుగుణంగా లేవని భవిష్యత్ అవసరాలను దృష్టిలోకు వాటిని తయారుచేసే పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. భవిష్యత్ పాఠశాల ఎక్స్‌సీడ్ ఆధ్వర్యంలో వార్షిక జాతీయ సదస్సు జరిగింది. మంగళవారం నగరంలోని తాజ్‌కృష్ణ హోటల్‌లో జరిగిన ఈసదస్సులో హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ పెర్కిన్స్, ప్రోక్టర్ అండ్ గాంబుల్ సిఇఓ గురుచరణ్ దాస్ తదితరులు ప్రసంగించారు. భారత రాష్ట్రపతి డా॥ఏ.పి.జె.అబ్దుల్ కలాం పంపించిన సందేశాన్ని చదివి వినిపించారు. విలువలు, ప్రతిభ గల పిల్లల ప్రవర్తనలో మార్పు ద్వారా మన నాలెడ్జి సూపర్‌పవర్‌గా మారవచ్చని మాజీ రాష్ట్రపతి తన సందేశంలో ఉద్ఘాటించారు. ఇంటెల్ జీరో ఫౌండేషన్ రీసెర్చ్ విభాగ వ్యవస్థాపకుడు ప్రొ.డేవిడ్ పెర్కిన్స్ మాట్లాడుతూ ప్రస్తుత పాఠశాలలో ఏవిధానమైతే పిల్లలను ప్రతిభావంతంగా తీర్చి దిద్దగలుగుతుందో దాని గురించి అవగాహనలను పెంపొందించుకోవడానికి ప్రయత్నించాలన్నారు. ప్రొ.పీటర్ డ్రక్కర్ మాట్లాడుతూ ప్రపంచ పోటీకి తట్టుకుని నిలబడేందుకు వయస్సు పెరుగుతున్న కొద్దీ ఈ తరంలో విద్యాపాత విధానం కొనసాగడం మూసపద్ధతిలో బట్టీ పట్టించడం సృజనాత్మకతను పెంచి తీయడానికి ఉపయోగపడదన్నారు. ప్రోక్టర్ అండ్ గ్యాంబుల్ సిఇఓ గురుచరణ్ దాస్ తన ప్రసంగంలో దేశంలోని పలు అంశాలను ప్రస్తావించారు. ఆర్థికంగా ఎదుగుతున్న దేశంలో అవకాశాలు ఒకరోజుని బట్టి పడిపోతున్నాయని వ్యాఖ్యానించారు. ఒకప్పుడు రెండువేలు కలిగి పనిచేసే అవకాశం వస్తే దేశాభివృద్ధి ప్రపంచంలోనే నగరంలో అంతర్జాతీయస్థాయి విద్యావకాశాలు విస్తృతంగా మెరుగుపడ్డాయని వారు పేర్కొనారు. ఎక్స్‌సీడ్ సంస్థ దేశవ్యాప్తంగా 400 పాఠశాలలను దత్త త తీసుకుంటే ఆంధ్రరాష్ట్రంలో 100పాఠశాలలు అందులో ఉన్నాయి. అందులో విద్యార్థులకు దృక్పథపరమైన విధానం, అంశాల మూల విలువలు, భావవ్యాకరణం, సమాచార ఆధారం గా విద్యార్థులలో 20శాతం మెరుగు కనిపిస్తుందని అన్నారు. ఐడిస్కవరి సంస్థ సిఇఓ ఆశిష్ రాజగోపాల్ మాట్లాడుతూ భారత్ నాలెడ్జి సూపర్ పవర్ ఎదుగుతోందని గుణాత్మక విద్యావిధానం ద్వారా విద్యార్థులు శీలవంతులవుతారని అన్నారు. సమావేశంలో ప్రొ.హార్వర్డ్ గార్డన్ కోతో పాటుగా దేశవ్యాప్తంగా 250 పాఠశాల లల నుంచి ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.